


https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279

# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily


ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 171 జిలు : 4 వెల: రూ : 2 మంగళవారం, 27 ఆగస్టు 2024


# బైడెన్‌కు ప్రధాని మోదీ ఫోన్..



**అగ్రనేత** న్యూస్ : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో ఫోన్ మాట్లాడినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌లో తాజా పరిస్థితులు సహా ఆయా ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై సమగ్రంగా చర్చించినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. భారతదేశం-అమెరికా భాగస్వామ్యం పట్ల అధ్యక్షుడు బైడెన్ నిబద్ధతను ప్రధాని మోదీ ప్రశంసించారు. భారత్-అమెరికా భాగస్వామ్యం ఇరు దేశాల ప్రజలతో పాటు మొత్తం మానవాళికి ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా ఉందని ఇరువురు నేతలు హైలైట్ చేశారు. అలాగే ఉక్రెయిన్‌లో పరిస్థితితో సహా వివిధ ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై చర్చించారు. తన ఇటీవలి ఉక్రెయిన్ పర్యటన గురించి కూడా ప్రధాన మంత్రి అధ్యక్షుడు బైడెన్‌కు తెలియజేశారు. యుద్ధభూమిలో ఇరుదేశాల మధ్య శాంతి నెలకొనాలని, వీలైనంత త్వరగా స్థిరత్వం, శాంతిస్థాపన దిశగా భారత్ తరపున పూర్తి మద్దతును పునరుద్ఘాటించినట్లు చెప్పారు. శాంతి, సుస్థిరత త్వరగా తిరిగి రావడానికి భారతదేశం పూర్తి మద్దతును ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. అలాగే బంగ్లాదేశ్ పరిస్థితుల గురించిపై ప్రస్తావన వచ్చినట్లు ప్రధాని మోదీ తెలిపారు. బంగ్లాదేశ్ పరిస్థితిపై ఇరువురు నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ముఖ్యంగా హిందువుల భద్రత, త్వరగా సాధారణ స్థితిని నెలకొల్పాల్సిన అవసరాన్ని చాటిచెప్పినట్లు తెలిపారు. క్వాడ్‌తో సహా బహుపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు తన నిబద్ధతను పునరుద్ఘాటించారు మోదీ.

# నిరుద్యోగులను కొందరు కావాలనే రెచ్చగొడుతున్నారు: సీఎం రేవంత్‌రెడ్డి



**అగ్రనేత** న్యూస్ : నిరుద్యోగులను కొందరు కావాలనే రెచ్చగొడుతున్నారని సీఎం రేవంత్ అన్నారు. గత ప్రభుత్వం ఎవరినీ పట్టించుకోలేదని.. తాము అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నామని తెలిపారు. సోమవారం రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కులను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు పంపిణీ చేశారు. సివిల్స్‌లో ప్రిలిమ్స్ ఉత్తీర్ణత సాధించి మెయిన్స్‌కు ప్రిపేర్ అవుతున్న 135 మందికి ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరికి రూ. లక్ష చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గానికో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పెడతామని, ఈ ఏడాది 100 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తామని పేర్కొన్నారు. కొందరు నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్.. నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. కేవలం 90 రోజుల్లోనే 30 వేల మందికి నియామక పత్రాలు అందించామన్నారు. మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నామని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో యువత మరింతగా రాణించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో పేదలకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయంలో సచివాలయంలోకి ఎవ్వరిని రానివ్వని పరిస్థితి ఉండేదని, సచివాలయంలోకి వెళ్తే అరెస్టులు చేశారని మండిపడ్డారు. అటువంటి పరిస్థితి ఇప్పుడు లేదన్నారు.



# రెండేళ్ల క్రితం గ్రూప్ 2 నోటిఫికేషన్..

హైదరాబాద్, ఆగస్టు 26: తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 18 విభాగాల్లో 783 గ్రూప్ 2 పోస్టుల భర్తీకి సంబంధించిన రాత పరీక్షల తేదీలను టిజీపీఎస్సీ ప్రకటించింది. ఇప్పటికే వరుసగా నాలుగుసార్లు వాయిదా పడిన గ్రూప్ 2 పరీక్షలు ఎట్టకేలకు నిర్వహించేందుకు సర్కార్ ఏర్పాట్లు చేస్తుంది. ఈ ఏడాది డిసెంబరు 15, 16 తేదీల్లో నిర్వహించనున్నట్లు తాజాగా వెల్లడించింది. రెండు రోజుల పాటు జరిగే పరీక్షలు మొత్తం నాలుగు పేపర్లకు ఉంటాయి. రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్షలు జరుగుతాయి. డిసెంబరు 15న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1 (జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్), అదేరోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 (హిస్టరీ, పాలిటీ, సొసైటీ) పరీక్ష జరుగుతుంది. డిసెంబరు 16న ఉదయం సెషన్‌లో పేపర్ 3 (ఎకానమీ, డెవలప్‌మెంట్) పరీక్ష, మధ్యాహ్నం సెషన్‌లో పేపర్ 4 (తెలంగాణ ఉద్యమం, ఏర్పాటు) పరీక్షలు జరుగుతాయి. ఈ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు పరీక్ష తేదీకి సరిగ్గా వారం రోజుల ముందు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ వెల్లడించారు. నిజానికి రెండేళ్ల క్రితం నోటిఫికేషన్ వెలువడినప్పటికీ.. ఇప్పటి వరకు గ్రూప్ 2 పరీక్ష జరగకపోవడం తెలిసిందే. తెలంగాణ గ్రూప్-2 సర్వీసుల్లో 783 ఉద్యోగాలకు 2022లో ఉద్యోగ ప్రకటన వెలువడింది. ఈ పోస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. నోటిఫికేషన్ వెలువడిన కొద్ది రోజులకు ప్రకటించిన షెడ్యూలు ప్రకారం 2023 ఆగస్టు 29, 30 తేదీల్లో ఈ పరీక్షలు జరగాల్సి ఉంది. ఎన్నికల అనంతరం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం టీజీపీఎస్సీకి కొత్త బోర్డును ఏర్పాటు చేసి, రాత పరీక్షల తేదీలను మూడోసారి మార్చింది. ఆగస్టు 7, 8 తేదీలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అయితే డీఎస్సీ, ఇతర పోటీ పరీక్షల నేపథ్యంలో మూడోసారి కూడా పరీక్షలు వాయిదా వేయాలని నిరుద్యోగ అభ్యర్థులు డిమాండ్ చేయడంతో డిసెంబరులో నిర్వహిస్తామని తాజాగా వెల్లడించింది. ఎట్టకేలకు రెండేళ్ల తర్వాత గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు సర్కార్ ముందుకొచ్చింది.

# ఏపీలో మంకీపాక్స్ కలకలం.. అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం



ప్రపంచవాప్తంగా హడలెత్తిస్తున్న మంకీపాక్స్ ఏపీలోనూ కలకలం రేపింది. దుబాయ్‌నుంచి విజయవాడకు వచ్చిన ఓ చిన్నారికి మంకీపాక్స్ లక్షణాలు ఉన్నట్లు వార్తలు రావడంతో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందుకోసం విజయవాడ కొత్త ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరు పడకలతో ఓ వార్డును సిద్ధం చేసింది. అందులో అధునాతన పరికరాలను అందుబాటులో ఉంచింది. సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లో ఈ ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేష్‌తెలిపారు. అన్ని రకాల ఇంజక్షన్లను అందుబాటులో ఉంచామని ఆయన చెప్పారు. ఇప్పటికే భారత ప్రభుత్వం దీనిపై అప్రమత్తమైంది. ఇదిలావుంటే డబ్ల్యూహెచ్‌వో హెచ్చరికల నేపథ్యంలో ప్రధాని మోదీ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. అన్ని రాష్ట్రాల్లోనూ టెస్టింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్రం సూచించింది. అన్ని విమానాశ్రయాలను అప్రమత్తం చేసి విదేశాల నుంచి వచ్చేవారికి వైద్య పరీక్షలు చేయాలని తెలిపింది. ఇటు తెలంగాణ ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. హైదరాబాద్‌లోని గాంధీ, నల్లకుంట ఫీవర్ ఆస్పత్రుల్లో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు. గాంధీ ఆస్పత్రిలో ఇందుకోసం ప్రస్తుతం 20 పడకలు కేటాయించారు. అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంతవరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదని అధికారులు చెబుతున్నారు. తాము పూర్తి స్థాయి అప్రమత్తంగా ఉన్నట్టు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అంటున్నారు.

# ఈ నెల 31 వరకు తెలంగాణలో భారీ వర్షాలు..



## హెచ్చరించిన వాతావరణశాఖ

ఈ నెల 29 నాటికి తూర్పు మధ్య, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పాడే అవకాశం ఉందని.. ఏపీ, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ క్రమంలో తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని పేర్కొంది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. 27న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. 28న ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో వానలు కురుస్తాయని పేర్కొంది. ఈ నెల 29, 30 తేదీల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ మేరకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




కాప్రా, ఆగస్టు 26( అగ్రనేత ): ఉప్పల్ నియోజకవర్గం ఏఎస్ రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీ దేవీనగర్ లో మాధురి ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధం అయింది. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి దగ్ధమైన ఇంటిని పరిశీలించి మాధురి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, ఎస్ ఏ. రహీమ్, సత్తమ్మ, పడాల ఆనంద్, రాజీ రెడ్డి, జై జవాన్ కాలనీ అధ్యక్షుడు తిరుమలయ్య, కాలనీ వాసులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



ఉప్పల్, ఆగస్టు 26( అగ్రనేత ):శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా బి జె ఆర్ కాలనీ లో శ్రీ గోపి క్రిష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని శ్రీ కృష్ణ దేవాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, బి జె పి పార్టీ డివిజన్ అధ్యక్షుడుకె రమేష్ యాదవ్, బి జె. ఆర్ కాలనీ అధ్యక్షుడు ఎస్ ఏ. రహీమ్, మనెమ్మా, బి ఆర్ ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, సత్తమ్మ, పడాల ఆనంద్, ప్రమోద్, రాజు, రమేష్ యాదవ్, వెంకటయ్య యాదవ్ మరియు కాలనీ వాసులుగగన్ కుమార్, జి నర్సింహా చారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న నేర్ధం భాస్కర్ గౌడ్




ఉప్పల్, ఆగస్టు 26 ( అగ్రనేత ): ఉప్పల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా ఉప్పల్ లోని బీరప్ప గడ్డ చిన్నారులు నిర్వహించిన వేడుకలకు నిర్ధం బాలయ్య నేర్ధం భాగ్యలక్ష్మి సేవా సంస్థ చైర్మన్ నేర్ధం భాస్కర్ గౌడ్ ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ఏ విషయంలోనైనా స్ఫూర్తినిచ్చే శ్రీకృష్ణ తత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి అంశంలో విజయం సాధించవచ్చని అన్నారు. శ్రీకృష్ణుడి కృపాకటాక్షం అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మానవ జీవితంలో 'గీత' బోధనలు ప్రభావశీలమైనవని, ప్రతి దశలోనూ కృష్ణ భగవానుడు కొలువై ఉంటారని పేర్కొన్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు షాహిద్, బన్నీ, తనీష్, సిద్దిక్ భాష, తేజ, శ్రవణ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.


# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన కృష్ణ లీల నృత్య మాల ప్రదర్శన




ఉప్పల్, ఆగస్టు 26( అగ్రనేత ): ఉప్పల్ మినీ శిల్పారామం లో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా కామాక్షి కళాక్షేత్రం గుర-ువులు కుమారి శివాని భాగవతుల శిష్య బృందం కూచిపూడి"కృష్ణ లీల-నృత్య మాల" ప్రదర్శన ఆధ్యంతం అలరించింది. బ్రహ్మాంజలి, వినాయక కౌతం, మహా గణపతిమ్, తాండవ నృత్యకారి, నారాయణీయం, శృంగార లహరి , నారాయణీయం, ముద్దుగారే యశోద, మండూక శబ్దం, హిందోళం తిల్లాన అంశాలను తన్వి, నిత్య, ధృతి, సమన్విత, శ్రీనిక, శ్రీవిద్య, వినూత్న, అభిజ్ఞ, నైనా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.




# అభి సాయి దత్త ట్రస్ట్ ఆశ్రమంలో ఘనంగా పంగ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**
**- ఆశ్రమ పిల్లలకు క్రికెట్ కిట్ నిత్యవసర సరుకులు అందజేత**



ఉప్పల్, ఆగస్టు 26( అగ్రనేత న్యూస్ ): ఉప్పల్ స్వరూప రెడ్డి కాలనీలోని అభి సాయి దత్త ట్రస్ట్ అనాధాశ్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పంగ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కేక్ కట్ చేసి మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని ఉన్న పిల్లలకు ఆడుకోవడానికి క్రికెట్ కిట్ ను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆశ్రమం పిల్లలకు అన్నదానం నిర్వహించి దాదాపు పదివేల విలువచేసే నిత్యవసర సరుకులను ఆశ్రమానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అరటికాయల భాస్కర్ ముదిరాజ్ ,ఆకుల మహేందర్, చింతల నరసింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి, టంటం వీరేష్, ఐలేష్, అంజయ్య, నిరంజన్ ,సుక్క కిరణ్, శీను, రంగ భాస్కర్, రామ్ రెడ్డి ,పెంజర్లా సాయి రెడ్డి, గంధం సంపత్ , సల్ల సందీప్ రెడ్డి,పంగ యాదగిరి రెడ్డి, నవీన్ గౌడ్, పోల్కం దుర్గాప్రసాద్, చిలుగూరి శ్రీకాంత్, రేకల శీను, జిన్నా నరసింహ, భాష, వెంక రెడ్డి , టిఆర్ఎస్ ముఖ్య నాయకులు, స్వరూప రెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# లేడీస్ ఎంపోరియం ని ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి




రామంతాపూర్, ఆగస్టు 26( అగ్రనేత ): లక్ష్మీనారాయణ కాలనీ రామంతాపూర్ లో నిర్వహకులు నామాని నాగరాజ్ రెడ్డి ఆధ్వర్యంలో లో శ్రీ లక్కీ లేడీస్ ఎంపోరియం ను ముఖ్య అతిదిగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లూకాస్ ,నాగేశ్వర్ రావు ,మధు బాబు ,సుధాకర్ ,రాజయ్య గుప్తా ,సుధాకర్ ,అశోక్ గౌడ్ ,బ్రహ్మ చారి ,బిక్షపతి చారి ,శ్రీహరి చారి ,జాకీర్ ,సీను ,రాజమౌళి ,ఖాజా ,కృష్ణ ,నగేష్ ,లక్ష్మి ,పుష్ప ,వినోద ,గీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మార్గదర్శకుడు శ్రీకృష్ణుడు

**- దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు**
**- వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు**
**- స్వామివారికి డోలారోహణం**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి ఝరాసంగం : భగవత్ గీతలో జీవిత సారం చెప్పిన శ్రీకృష్ణ పరమాత్ముడిని నిత్యం మనం స్మరించుకోవడం అదృష్టంగా భావించాలని ఆయన చెప్పిన మార్గంలో నడవాలని ప్రతి ఒక్కరు భగవద్గీత ను అనుసరించాలని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖమణి అవధూత గిరిమహారాజ్ , డాక్టర్ మహంతు సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. సోమవారం కృష్ణాష్టమి సందర్భంగా ఆశ్రమ ఆవరణంలోని అష్ట శైలి గో మందిర్ వద్ద కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. మహిళలు స్వామివారికి డోలహారోనము, అభిషేకము, గోపూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దేశ్వర స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమతమ జీవితాలను నిత్యం భగవంతుణ్ని స్మరించేందుకు అనుకూలంగా తీర్చిదిద్దుకోవాలని శ్రీకృష్ణుడిని మనసులో స్మరించుకుంటే ఎలాంటి పాపభీతీ లేకుండా విశుద్ధంగా జీవించగలుగుతాం. సకల ఆపదల నుంచి తమను తాము రక్షించుకునే రహస్యం ఇదేనని పేర్కొన్నారు. కాగా శ్రావణ సోమవారం సందర్భంగా భక్తులు వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చి జ్యోతిర్లింగాలు, దత్తాత్రేయ స్వామి, పంచ వృక్షాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ అగ్రనేత ప్రతినిధి జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోనహరేకృష్ణ మూవ్ మెంట్ జహీరాబాద్ డాక్టర్ వినోద్ కుమార్ గారిఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది జహీరాబాద్ పట్టణంలోని శ్రీభవానీ మాత ఆలయం వద్ద నుండి రామ,కృష్ణ గోవిందా అని స్మరిస్తూ,సంకీర్తన చేస్తూ పద్మశాలి భవన్ వరకు పాదయాత్రగా వెళ్లి అక్కడ తులసి హారతి,గురువందన,హరినామ సంకీర్తన,మంగళ హా-రతి,అత్యత్మికత సందేశం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది... కార్యక్రమంలో నగర సంకీర్తన ప్రతినిధులు,భక్తులు,పట్టణ ప్రముఖులు,వివిధ కుల సంఘాల నాయకులు,మహిళలు పాల్గొని విజయవంతం చేసి,భగవంతున్ని కృపకు పాత్రులు కావాడం జరిగింది

# లలితా జ్యువెలరీ 55వ షోరూంను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు.

లలితా జ్యువెలరీ 55వ షోరూంను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు. ఈ నెల 18న హైదరాబాద్ లోని సూచిత్రా సర్కిల్ లో గల లలితా జ్యువెలరీ 55వ నూతన షో రూం మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడారు.. లలితా జ్యువెలరీ ద్వారా ఎంతో మందికి ఉపాధి కలగడమే కాకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించి ప్రజలకు బంగారాన్ని, వెండిని అందుబాటులో ఉంచుతున్నారన్నారు. లలితా జ్యువెలరీ అధినేత కిరణ్ కుమార్ మాట్లాడుతూ చదువుకున్న వారికి ఐటీ ఉద్యోగాలు వస్తాయి కానీ, చదువులేని వారికి ఉపాధి కల్పించే విధంగా తమ సంస్థలు పనిచేస్తాయని తెలిపారు. రాబోయే 2 నెలల్లో వరంగల్,మిర్యాలగూడ,ఖమ్మం నగరాల్లో షో రూములు ప్రారంభించబోతున్నట్లు కిరణ్ కుమార్ తెలిపారు.



# జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ తొలి జాబితా విడుదల

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ తొలి జాబితా విడుదల జమ్మూకశ్మీర్ తొలి అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల తొలి జాబితాను సోమవారం విడుదల చేసింది. మొత్తం మూడు విడతలకు సంబంధించి 44 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. తొలి విడతలో 15 మంది, రెండో విడత కోసం 10 మంది, మూడో దశకు 19 మంది అభ్యర్థులను ఖరారు చేసింది. కాగా, సెప్టెంబరు 18న తొలి విడత, 25న రెండో విడత, అక్టోబరు 1న మూడో విడత పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబరు 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి.




# అంగరంగ వైభవంగా కాంతి హై స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఆర్మూర్ ఆగస్టు 26, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :ఆర్మూర్ పట్టణంలోని కాంతి హై స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణునికి పూజ చేసారు. ఉట్టి కొట్టడం మరియు దాండియా ఆటలతో పిల్లలు అలరించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు మరియు గోపికల వేషధారణలో చూడముచ్చటగా నృత్యాలు చేసి ఆహ్లాదపరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుని జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని చిన్నప్పటినుంచి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నా, ధర్మం వైపు నిలబడి ధర్మాన్ని పరిరక్షించేందుకు పూనుకున్నారని, మనం మన పని మాత్రమే చేయాలని ఫలితం గురించి చింతంచకూడదు అని తెలియ చెప్పారని, ఆయన బాటలోనే నడిచి విద్యార్థులందరూ కూడా అత్యున్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# స్కూల్ పేరు మార్పు గమనించగలరు





**ఘట్ కేసర్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.**

ఘట్కేసర్ అగ్రనేత న్యూస్: హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘట్ కేసర్ పట్టణం లోని హెూలీ ఫేయిత్ గ్రామర్ హై స్కూల్, ఎన్ ఎఫ్ సీ నగర్ లోని స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల లోని చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో పోటీ పడ్డారు. విద్యార్థి దశలోనే మహాభారతం, భాగవతం, రామాయణం వంటి చరిత్రలు వాటి ప్రాధాన్యతను వేషధారణతో ప్రదర్శించడం వల్ల భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి తెలిపారు. అత్యుత్తమ వేశాధారణ తోపాటు ఉత్తమంగా ప్రదర్శనలు చేసిన విద్యార్థులను అయన అభినందించి బహుమతులను అందజేశారు.

# నేడు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో ఢిల్లీకి వెళ్లనున్న కేటీఆర్

అగ్రనేత న్యూస్ ప్రతినిధి :హైదరాబాద్ ఆగస్టు 26 బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీకి వెళ్తున్నారు. తనతో పాటు ఆయన 20 మంది బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలను, పార్టీ కీలక నేతలను ఢిల్లీకి తీసుకెళు న్నారు. ఈ సాయంత్రం 5 గంటలకు వీరంతా శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయల్దేరుతారు. పార్టీ కీలక నేతలో కలిసి కేటీఆర్ ఢిల్లీకి వెళ్లనుండటం తెలం గాణ పొలిటికల్ సర్కిల్స్ లో చర్చనీయాంశంగా మారింది. వీరు ఎందుకోసం ఢిల్లీకి వెళు న్నారనే చర్చ జరుగుతోంది. మరోవైపు ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కేటీఆర్ సోదరి, ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలోని తీహార్ జైల్లో ఉంటున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఆమె బెయిల్ కోసం చేసిన ప్రయత్నాలేవీ సఫలం కాలేదు. కవిత బెయిల్ పై రేపు సుప్రీంకోర్టు తుది తీర్పును వెలువరించ నుంది



# క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.

అగ్రనేత ప్రతినిధి రామన్నపేట:మండల కేంద్రంలో ని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు బాలకృష్ణుని, గోపికల వేషధారణలతో అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఉట్ల పండుగ లో విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాల్గొని ఉట్లు కొట్టి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కారెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, ఉపాధ్యాయులు మురళి, రషీద్, శ్రీనివాస్, నరేష్, ప్రవీణ్, జానకి, పునందాస్, ఉమా రాణీ, వినోద, మహాలక్ష్మి, విజయలక్ష్మి, మానస, మమత, అస్మా, ఫారియా, సుమయా, శ్రావణి, కరుణ తదితరులు పాల్గొన్నారు.




# కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానం

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి అంజనాదేవి




ఎల్బీనగర్, ఆగస్టు ,26' అగ్రనేత న్యూస్:విద్యార్థులు చదువులతో పాటు క్రీడా రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని శ్లోక ది గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ అంజనాదేవి పిలుపునిచ్చారు. యొద్ద గోజుర్యు స్పోర్ట్స్ కరాటే దు ఆర్గనైజేషన్ మాస్టర్ పి.ఎం.రాము ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానం చేశారు. బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమానికి శ్లోక ది గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ అంజనాదేవి ముఖ్య అతిథిగా హాజరై కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్టులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతిఒక్క విద్యార్థి విద్యతో పాటు క్రీడారంగాల్లో రాణించాలని సూచించారు. అంతకుముందు అతిథులను మాస్టర్ పి.ఎం.రాము, నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వి.రాజశేఖర్ గౌడ్, బి.రాము, ఎ.సతీష్, టి.సంజీవ్ సింగ్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 29,30,31 తేదిల లో ఆర్మూర్ మండల స్థాయి(రూరల్) క్రీడలు

ఆర్మూర్ ఆగస్టు 26, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :ఆగష్టు 29,30,31 తేదీలలో ఆర్మూర్ మండల స్థాయి రూరల్ అంతర్ పా-ఠశాల ల క్రీడలు "క్షత్రియ హై స్కూల్ చేపూర్" లో నిర్వహించడం జరుతుందని. కన్వీనర్ గా జెడ్ పిహెచ్ఎస్ చెపూర్ హెచ్ఎం చేతన కుమారి, కో కన్వీనర్ గా, పి.లక్ష్మి నరసింహ స్వామి మరియు ఆర్గ-నైజింగ్ కార్యదర్శిగా ఎం.గంగాదర్ పి డి జెడ్పిహెచ్ఎస్ చేపూరు, కో ఆర్గనైజింగ్ కార్యదర్శి గా బ్రిజేశ్ వ్యవహరిస్తారని ఆర్మూర్ ఎంఈఓ రాజ గంగారాం తెలపడం జరిగింది

# ఆర్మూర్ బస్ స్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ఆర్మూర్ ఆగస్టు26, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్ :ఆర్మూర్ బస్



స్టాండ్ ను ఆకస్మికంగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తనిఖీ చేయడం జరిగింది బస్టాండ్ ప్రాంగణంలో గల హెూటల్స్,ఇతర దుకాణ సముదాయాలను పరిశీలించి ఎక్కువ ధరలకు అమ్మినట్లు అయితే చర్యలు తప్పవని హెూటల్స్ లో శుభ్రత నాణ్యమైన ఆహారం అందించాలి అని అన్నారు, చరవాణి లో అర్ ఎం తో మాట్లాడుతూ ఆర్టీసి హద్దులు గుర్తించి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని అలాగే మరుగుదొడ్లు, బత్రూమ్స్ శుభ్రంగా ఉండేలా చూడాలని కోరారు. మున్సిపల్ కమిషన్ ర్ తో మాట్లాడుతూ చెత్త చెదారం ఎప్పటికప్పుడు తీయాలి అని కోరారు చైన్ స్నాచింగ్ వంటివి జరుగకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి అని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్టీసి డీఎం,సూపర్ డెంట్ ఇతర అధికారులు పాల్గొన్నారు

# శ్రీ కృష్ణుని జీవితం మానవాళికి గొప్ప సందేశం : ముఖ్య అతిధిగా పాల్గొన్న వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులు



సూర్యాపేట టౌన్, ఆగస్టు26 (అగ్రనేత న్యూస్) :శ్రీ కృష్ణుని జన్మదినం కృష్ణాష్టమి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45 వ వార్డు విద్యానగర్ నందు గల గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద అంగన్ వాడి కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకలలో ముఖ్య అతిధిగా వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు అలరించి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉట్టి కొట్టారు. పరుగుపందెంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ లు మాట్లాడుతూ శ్రీ కృష్ణుని జన్మదిన వేడుకలు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని, అత్యంత ఆనందోత్సాహాలతో విదేశాలలో, దేశవ్యాప్తంగా క్రష్ణాష్టమి వేడుకలను జరుపుకుంటారని అన్నారు. శ్రీ కృష్ణుని బాల్యమంతా స్నేహితుల మధ్య బృందావనంలో ఆటపాటలతో గడిపాడరని, శ్రీ కృష్ణుడు భోధించిన భగవద్గీత మానవాళికి మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులు బహుమతులను అందించి ఆశీర్వదించి, స్వీట్లు, బిస్కట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ మల్లీశ్వరి, ఉమామహేశ్వరి, సంధ్య, నవనీత, జ్యోతి, దివ్య, మ్రధుల, పద్మ, కుక్కడపు భిక్షం, సందీప్, ఇస్మాయిల్, అనిల్ , మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ పండగను ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలి - ఏసీపీ శ్రీనివాసరావు



కూకట్ పల్లి ఆగస్టు 26 (అగ్రనేత ) కూకట్ పల్లి ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో సోమవారం గణేష్ మండప నిర్వాహకుల సమావేశంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో నిబంధనలు పాటించాలని సీసీ కెమెరాలను బిగించుకోవడం ఫైర్ సేఫ్టీ తప్పకుండా పాటించాలని రాత్రి 10 దాటిన తర్వాత సౌండ్ సిస్టం ఆఫ్ చేయాలని డీజే కు అనుమతి లేదని శాంతియుత ప్రశాంతత వాతావరణం లో పండుగ జరుపుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసిపి, కూకట్ పల్లి ఇన్స్పెక్టర్, కె పి హెచ్ బి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, కూకట్ పల్లి డిఐ, ఎస్ ఐ లు,అధిక సంఖ్యలో గణేష్ మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.



సదాశివపేట అగ్రనేత న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట ని స్థానిక శిశు మందిర్ స్కూల్ ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ, బిజెపి ఓబీసీ చైర్మన్ పుల్ల%శీ% సురేందర్ స్కూల్ కమిటీ ప్రధాన కార్యదర్శిసభ్యులు రాజయ్య స్కూల్ ప్రధాన ఆచార్యులు నరసింహ గౌడ్ ధర్మరాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ధర్మానికి న్యాయానికి ప్రతిరూపము శ్రీకృష్ణ భగవానుడని, అపర మేధా సంపత్తి కలిగిన వ్యక్తిని శ్రీకృష్ణుని జీవిత చరిత్ర ఆదర్శమని చిన్నప్పటి నుంచే రామా-యణ మహాభారత భగవద్గీత పుస్తకాలను చదువుకుని ఆ బాటలో నడవాలని శ్రీకృష్ణ వేషదఆ రణలో గోపికలు వేషధారణలో అలంకరించుకొని పిల్లలతో ఉట్టి కొట్టించిన తరువాత సంస్కృతిక కార్యక్రమాలను జరిపారు.

# రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేసి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలి:29న తహసిల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయండి:సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ

సూర్యాపేట టౌన్, ఆగస్టు26 (అగ్రనేత న్యూస్) :రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాట నిలబెట్టుకోవాలని రైతులందరికీ రుణమాఫీ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న తహసీల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక సిపిఐఎం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ చేయాలన్నారు. రుణమాఫీ అమలు కోసం రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని, రూ.2 లక్షల పైనున్న మొత్తాన్ని చెల్లించకుండానే మాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 40% మందికే రుణమాఫీ చేశారని ఇంకా 60 శాతం మందికి మాఫీ కాలేదన్నారు హైడ్రా ఆధ్వర్యంలో హైదరాబాదులో అక్రమ కట్టడాలను కూల్చివేయడం మంచి పరిణామం అని వెంటనే రాష్ట్రవ్యాప్తంగా అక్రమ కట్టడాలను కూల్చివేత అమలు చేయాలని పేర్కొన్నారు. 73వ షెడ్యూల్ పరిశ్రమల కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. 29 న పార్టీ రాష్ట్ర కమిటీ




పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల ముందు సిపిఐఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నాకు రుణమాఫీ కానీ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# 16ఏండ్లు:34సార్లు అత్యవసర సమయంలో రక్తదానంతో ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్



సూర్యాపేట టౌన్,ఆగస్టు 26 (అగ్రనేత న్యూస్) :16ఏండ్ల కాలంలో 34సార్లు అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఎందరో ప్రాణాలను నిలిపి ఎంతో మంది ఆదర్శంగా నిలుస్తున్నారు సూర్యాపేటకు చెందిన హెడ్ కానిస్టేబుల్ పాలెల్లి రమేష్..ఏ పాజిటివ్ రక్తం కావాల్సిన వారికి అందుబాటులో ఉంటూ అత్యవసర సమయాల్లో రక్తదానం చేస్తూ తన వంతు సమాజ చేస్తున్నారు రమేష్..కరోన సమయంలో ఒకే ఏడాదిలో నాలుగు సార్లు రక్తదానం చేయగా రక్త కొరత లేకుండా సోషల్ మీడియా లో అన్ని రకాల గ్రూప్ లకు చెందిన వివిధ వర్గాలకు చెందిన వారితో గ్రూప్ ఏర్పటూ చేసి రక్తదానం చేసేందుకు నిత్యం అందుబాటులో ఉండే విదంగా తన వంతు ప్రయత్నాలు చేస-్తున్నారు.. అదే విదంగా ప్రతి సంవత్సరం అనాథ పిల్లలకు ఉచిత నోట్ బుక్స్ అందిస్తూన్నారు. అంతేకాకుండా ఇంటింటికి తిరిగి పాత బట్టలను సేకరించి అనాథ ఆశ్రమంలో ఉన్న వారికి అందించి తన దౌతృత్వాన్ని చాటుకుంటున్నడు.. ఖాళీ సమయాల్లో వంట చేస్తూ వచ్చిన ఆదాయంతో చదువుకోలేని పేద పిల్లలను చదివిస్తూ సేవ గుణాన్ని చాటుకుంటున్నారు. అవయవ దానంపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చేలా తన వంతు కృషి చేస్తున్నారు.హైదరాబాద్ కు చెందిన జీవన్ ధర్ సంస్థకు తన మరణాంతరం అవయవాలను దోనెట్ చేసేందుకు అగ్రిమెంట్ సైతం అందించారు రమేష్.

# గ్రామం బాగుండాలంటే ప్రజలందరూ సహకరించాలి



కార్యదర్శి చైతన్య

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి: ఆంజనేయులు మెదక్ మండలంలోని తిమ్మా నగర్ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అప్పుడే తమ గ్రామం అభివృద్ధి చెందుతుందని గ్రామపంచాయతీ కార్యదర్శి చైతన్య అన్నారు .గ్రామ పంచాయతీ ఆవరణలో విద్యార్థుల చేత ప్రజలకు అర్థ-మయ్యే రీతిలో గ్రామస్తులకు గ్రామపంచాయతీ భవనం. గ్రామంలో ఉన్న అంగన్వాడీ. కేంద్రాలు మరియు మంచిని ట్యాంకులు. విధి దీపాలు. మురికి కాలువలు. సీసీ రోడ్లు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణ ఎలా చేయాలో గ్రామ ప్రజలకు అర్థమయ్యే రీతిలో వారు వివరించారని పంచాయతీ కార్యదర్శి అన్నారు. ఎవరో వచ్చి తమ గ్రామాన్ని అభివృద్ధి చేస్తారని చూడటం కన్నా గ్రామస్తులు ఇంటికి ఒక్కరు చొప్పున వారానికి ఒక్కసారి సమయం కేటాయించి తమ గ్రామంలో నేలకొన్న సమస్యలను తామే పరిష్కరించుకునే విధంగా గ్రామస్తులకు సహకరించాలి. అంతేకాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పర్యావరణాన్ని పెంపొందించాలన్నారు. అప్పుడే తమ గ్రామం ఆదర్శ గ్రామంగా నిలుపుకోగలమని గ్రామస్తులు సహకరించి మన గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి కోరారు.

# ఎస్సీల వర్గీకరణ పేరిట కేంద్రం చిచ్చు పెడుతుంది.

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: ఎస్సీల వర్గీకరణ పేరుతో కేంద్రం అన్నదమ్ముల కలిసి ఉంటున్న ఎస్సీల మధ్య చిచ్చు పెడుతుందని మాల మహానాడు సంఘం నాయకుడు డాక్టర్ జనార్ధన్ తెలిపారు. సోమవారం సంగారెడ్డి లోని అంబేద్కర్ భవన్లో



ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశం సమీక్షలో ఆయన మాట్లాడారు. ఎస్సీలు అందరం కలిసి అన్న తమ్ముళ్ల అని మాట్లాడుకుంటూ ఎస్సీ వర్గీకరణ పేరుట కులాల మధ్య చిచ్చు పెడుతుందని డాక్టర్ జనార్ధన్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ పేరుతో అనగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎస్సీ వర్గీకరణ చాలా బాగుంది అనడం నిదర్శనానికి దారితీస్తుందని ఆయన తెలిపారు. వర్గీకరణ అనేది ఓట్ల కోసమా మరి నోట్ల కోసమా, పదవుల కోసమా, ఆశల కోసమా అనేది ఎవరికి అర్థం కావడం లేదు. అన్నదమ్ముల ఉండేటటువంటి అక్కచెల్లెళ్ల మెలిగేటటువంటి సమాజంలో ఇలా చిచ్చుపెట్టే ప్రభుత్వాలు ఉండరాదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతి ఊర్లో ఏ కులమైనా అన్న దమ్ముల్లా మెలుగుతారు, మరియు అక్కచెల్లెళ్ల మెలుగుతారు, అలాగే మామ వరసలు గాని బావ వరుసలు కానీ కలుపుకొని మాట్లాడుకుంటారు ఏ కులం ఏది అని ఎవరు అడగరు కానీ కేంద్ర ప్రభుత్వం పెద్ద చిచ్చు పెట్టి ఎస్సీ వర్గీకరణ పేరిట ప్రజలను ముంచుతుందని ఆయన తెలిపారు. తక్షణమే ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశా-ారు. వర్గీకరణ రద్దు కోసం త్వరలో ఉద్యమం ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తదితరులు అందరు పాల్గొన్నారు.

# డబిల్పూర్ ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



మేడ్చల్ అగ్రనేత న్యూస్ ప్రతినిధి శివకుమార్:మేడ్చల్ మండలంలోని డబిల్పూర్ గ్రామంలో ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాజన్మాష్టమి వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించినారు. చిన్నారులు వివిధ వేశాదారణలతో,ఆట పాటలతో ఆకట్టుకున్నరు. రుక్మిణి, రాధా, సత్య భామ ల వేశాదారణలతో నృత్యాలు చేయగా, చిన్ని కృష్ణులు ఉట్టికొట్టారు. అనంతరం శ్రావణమాసం కృష్ణపక్షంలో అష్టమి రోహిణి నక్షత్రంలో అర్ధరాత్రి నిర్మించాడని కృష్ణపక్షం, కాబట్టి కృష్ణాష్టమి గా, గోకులాస్టమిఅని కూడా అంటారు, గానామృతంలో తెలుగు సంస్కృతి పాటలు. ఆనందోత్సవంలో కమిటీ సిబ్బంది. ఈ కార్యక్రమంలో సృజన, కోమలా, రజిత,అరుణ, మురళీకృష్ణ, స్రవంతి, గోపనాగరాజు,ధన్ స్రవంతి,సాయి ప్రియాంక, వెంకట్ రమణ, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుపై ఎలుగుబంటి దాడి

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు :ఎలుగుబంటి దాడిలో గాయపడిన రైతు నేడు వేకువజామున పొలంలో నీళ్లు



చూడడానికి కెళ్లిన రైతు అకస్మాత్తుగా ఎలుగుబంటి రైతు పై దాడి చేసింది. మెదక్ జిల్లాలోని హావేలి ఘనపూర్ మండలం గ్రామ పంచాయతీ దుపుసింగ్ తండా పరిధిలో చోటుచేసుకుంది. మెదక్ ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ రమేష్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం ఇలా వున్నాయి. సోమవారం ఉదయం మెగావత్ రవి (45) సంవత్సరాలు యధావిధిగా రోజు తన పొలంలోకి వెళ్లి చూచి తిరిగి వస్తుండగా చెరుకు తోట నుంచి ఎలుగుబంటి కనిపించడం పరుగుతియ్యంగా రైతు పై ఎలుగుబంటి దాడి చేసింది. ఈ దాడిలో రవికి తీవ్రగాయాలయ్యాయి. పక్కనున్న వున్న రవి కేకులు వెయ్యగా పక్కనే వున్న రైతులు ఆందోళన చెంది హుటాహుటిన మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం మెదక్ పట్టణ ములోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన తో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ వివరణ కోరగా తక్షణం సహాయం కోసం 10 వేల రూపాయలను అందించమని తెలిపారు. బాధితునికి మిగితా చికిత్స నిమిత్తం జిల్లా ఫారెస్ట్ అధికారి వైద్య ఖర్చులు అందిస్తారాని ఆయన పేర్కొన్నారు.

# క్లిష్టమైన శస్త్రచికిత్సతో ప్రాణాలు కాపాడారు

## ఎంసీహెచ్ వైద్య బృందం ఘనత తల్లీబిడ్డలు క్షేమం



అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు :మెదక్ మాత శిశు సంరక్షణ కేంద్రంంలో ఓ మహిళకు క్లిష్టమైన శస్త్రచికిత్స చేసి ప్రాణాలు కాపాడినట్లు డీసీహెచ్ఎస్ డాక్టర్ శివ దయాల్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. చిన్న శంకరంపేట మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన కర్రోళ్ళ జ్యోతి పురిటి నొప్పులతో బాధపడుతుండగా.. వెంటనే ఆదివారం ఉదయం మెదక్ ఎంసీహెచ్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. డా శివ దయాల్ వైద్య బృందం డాక్టర్లు శిల్ప, సునీల్, ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో రాత్రి శస్త్రచికిత్సను ప్రారంభించారు. ఆ సమయంలో మహిళ కడుపులో (అండాశయ తిత్తి) కణితిని గుర్తించారు. దాదాపు మూడు గంటల పాటు శ్రమించి కిలోన్నర కణితి తొలగించి.. తల్లి బిడ్డలకు ప్రాణం పోశారు. ఈ సందర్భంగా డీసీ హెచ్ ఎస్ మాట్లాడుతూ.. జ్యోతిని రెండో కాన్పు కోసం ఎంసీ హెచ్ ఆసుపత్రికి తీసుకొచ్చారు న్నారు. వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి.. చికిత్స ప్రారంభించామన్నారు. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేశామని.. గర్భిణీ మహిళ కడుపులో కణితులు ఏర్పడడం చాలా అరుదు అన్నారు.. కణితిని బయాప్సీకి పంపినట్లు తెలిపారు. క్లిష్టమైన ఆపరేషన్ చేసి తల్లి బిడ్డలకు ప్రాణం పోసిన వైద్య బృందానికి ఆ మహిళా భర్త మహిపాల్ కృతజ్ఞతలు తెలిపాడు.

# ఇసోజిపేటలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



అగ్రనేత పుల్కల్ రిపోర్టర్ రవికుమార్ : ఇసోజిపేట గ్రామంలో, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి, ఇసోజి పేట గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గ్రామంలో రుద్రాన్స్ , శ్రీయాన్షి చిన్నారులకు రాధా కృష్ణుని యొక్క ,వేషధారణ వేయించి చిన్న పిల్లల యొక్క తల్లిదండ్రులు కృష్ణుని వేషాలు వేపించి, కృష్ణుని యొక్క చరిత్ర చెప్పడం జరిగింది. చిన్నపిల్లలు కృష్ణుని యొక్క వేషాధరాన వేసుకున్నందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని , తల్లిదండ్రులు చెప్పడం జరిగింది.శ్రీ కృష్ణ జన్మాష్టమిని కృష్ణాష్టమి, గోకులాష్టమి, అష్టమి రోహిణి, శ్రీ కృష్ణ జయంతి, శ్రీ జయంతి అని కూడా అంటారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసం కృష్ణపక్షంలోని అష్టమి తిథి, రోహిణి నక్షత్రంలో కృష్ణాష్టమి వేడుకలు జరుపుకుంటారు. విష్ణుమూర్తి పది అవతారాల్లో ఎనిమిదవ అవతారంగా ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడుగా జన్మించాడని పురాణాలు చెబుతున్నాయి.

# డ్రైవర్ లేకుండా నడిచే వాహనంలో ప్రయాణించిన మంత్రి.

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లా




కంది మండలం పరిధిలోని ఐఐటిలో తయారు చేసినటువంటి డ్రైవర్ లేకుండా నడిచే వాహనంలో మంత్రి శ్రీధర్ బాబు సోమవారం ప్రయాణించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ డ్రైవర్ అవసరం లేకుండా వాహనాలు తయారు చేయడం అభినందనీయమని తెలిపారు. వాహనాలను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. సంగారెడ్డి ఐఐటి విద్యార్థుల నైపుణ్యానికి మంత్రి శ్రీధర్ బాబు అభినందనలు తెలిపారు. డ్రైవర్ లేని వాహనం తయారు చేయడంలో ఐఐటి విద్యార్థుల పాత్ర చాలా అవసరమని రిమోట్ సిస్టంలో కారు వెళ్లడమనేది టెక్నాలజీ చాలా పెంచుతూ విద్యార్థులు తయారు చేసిన వంటి కారుకు డ్రైవర్ అవసరం లేకుండా నడుస్తుందని ఆయన తెలిపారు. మునుముందు టెక్నాలజీ డ్రైవర్ లేకుండా కార్లు నడు-స్తాయని ఆయన విపులీకరించి విద్యార్థులకు అభినందన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఐటి డైరెక్టర్ జీఎస్ మూర్తి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# అక్షరమాలతో పేద విద్యార్థులకు అండ.



సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి జిల్లా కంది మండలం అక్షరమాల పేరిట ఐఐటి నిర్వహించే కార్యక్రమంలో నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటామని ఆ సంస్థ డైరెక్టర్ జి ఎస్ మూర్తి పేర్కొన్నారు. అక్షరమాల కార్యక్రమం నాలుగో వార్షికోత్సవం సందర్భంగా ఐఐటీలో జరిగినది. వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు ఆన్లైన్ క్లాసుల ద్వారా అకాడమీ కోచింగ్, మరియు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు అక్షరమాల ద్వారా వాలంటీర్లు శిక్షణ ఇవ్వడంతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సవం అందించారు. అక్షరమాల పేరుతో పేద విద్యార్థులకు సంతోషంగా ఉందని ఆయన తెలిపారు ఐఐటి ఆన్లైన్ క్లాసులో ద్వారా శిక్షణ ఇవ్వడంతో అనేకమంది పేద విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని ఇలాంటి విద్యార్థులు ముందు ముందు ఐఐటికే వస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు కూడా నైపుణ్యంతో కూడిన విద్యార్థులు ఉన్నారని ఆయన తెలిపారు. గవర్నమెంట్ పాఠశాలలు ఐఐటి కి బదులుగా ఉన్నాయని ఆయన వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడంలో ప్రతిభ కనబరిచారని ఆయన తెలిపారు.

# సూరారం లోని నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు



కుత్బుల్లాపూర్ అగ్రనేత న్యూస్ ప్రతినిధి దుర్గారావు :సూరారం కాలనీలోని నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు, చిన్ని కృష్ణుల వేషంలో గోపికల వేషంలో చిన్నారులు సందడి చేశారు.బుడిబుడి అడుగులతో కోలాటాలతో ఆటపాటలతో చిన్నారులు నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు, విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సూరారం ఎస్సై శ్రీ వెంకటేశం పాల్గొని విద్యార్థులను అభినందించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం వై రాజేష్ కుమార్ తెలిపారు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ ఎం అరుణ మరియు టీచర్స్ అభినందించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co